
RNI NO.TELTEL/2023/12249

# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...




సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 79 | పేజీలు : 08 | శుక్రవారం | 27-03-2026 | వెల :4/-

PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.

## హైదరాబాద్‌తో పోల్చొద్దు

### బెంగళూరు స్థాయి వేరు: డీకే శివకుమార్

- గ్లోబల్ టెక్ హబ్స్ జాబితాలో బెంగళూరుకు 6వ ర్యాంక్, హైదరాబాద్‌కు 26వ స్థానం
- బెంగళూరు అభివృద్ధిపై కర్ణాటక అసెంబ్లీలో వాడీవేడీ చర్చ
- హైదరాబాద్‌తో పోటీయే లేదంటూ డీకే ఆసక్తికర వ్యాఖ్యలు
- నగరంలో 400 ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఉన్నాయన్న డీకే శివకుమార్


2

హైదరాబాద్ పల్స్,డెస్క్

బెంగళూరు నగరాన్ని హైదరాబాద్‌తో పోల్చవద్దని, ఈ రెండు నగరాల మధ్య పోలిక సరికాదని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే

## నేనే రిజెక్ట్ చేశా

- నన్ను ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఉండమన్నారు.. కానీ నేనే రిజెక్ట్ చేశా: ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- ఇరాన్ సుప్రీం లీడర్ పదవిని తనకు ఆఫర్ చేశారన్న ట్రంప్
- ఆ ప్రతిపాదనను తాను సున్నితంగా తిరస్కరించినట్లు వెల్లడి
- ఇరాన్‌తో రహస్య చర్చలు జరుగుతున్నాయని మరోసారి స్పష్టీకరణ
- ట్రంప్ వాదనలను పూర్తిగా ఖండించిన టెహ్రాన్


2

హైదరాబాద్ పల్స్,డెస్క్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ దేశ సుప్రీం లీడర్ పదవిని తనకు ఆఫర్ చేశారని, కానీ తాను దానిని తిరస్కరించానని అన్నారు.

## కంపెనీలేమో ఇక్కడ... సీఎస్ఆర్ నిధులు అక్కడా?

### కంపెనీల తీరుపై సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి



2

- రాష్ట్రానికి మరిన్ని సీఎస్ఆర్ నిధులు రావాలన్న ముఖ్యమంత్రి
- తెలంగాణలో కంపెనీలు ఏర్పాటు చేసి వేరే చోట ఖర్చు పెడితే ఎలా అని ప్రశ్న
- సీఎస్ఆర్ నిధుల సమీకరణ, వినియోగం కోసం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని సూచన
- రాష్ట్రస్థాయిలో సీఎస్ఆర్ సెల్ ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఇప్పటివరకు వచ్చిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) నిధులు ఆశించినస్థాయిలో లేవని, తెలంగాణలో కంపెనీలను ఏర్పాటు చేసి, సీఎస్ఆర్ నిధులను వేరేచోట ఖర్చు పెడితే ఎలా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి మరిన్ని నిధులు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలోని కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు ఇచ్చే నిధులు వినియోగమయ్యేలా చూడాలని అన్నారు



2

## 2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి

### : మంత్రి శ్రీధర్ బాబు

- పెట్టుబడిదారులతో 44 ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు తెలిపిన మంత్రి
- ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామన్న శ్రీధర్ బాబు
- విపక్షాలు విషప్రచారం చేస్తున్నాయని మండిపాటు


2

## బీసీలను అవమానించడమే

- రూ.3 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం బీసీలను అవమానించడమే: తలసాని
- బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందంటూ బీఆర్ఎస్ నిరసన
- బీసీలకు రూ. 20 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి ఆ ఊసే ఎత్తడం లేదన్న తలసాని
- సిద్ధరామయ్యతో అబద్ధపు హామీలు ఇప్పించి ఓట్లు దండుకున్నారని మండిపాటు

## క్రీడాపోటీల ఎత్తుగడ వేసింది

- అసెంబ్లీని నడపలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడాపోటీల ఎత్తుగడ వేసింది: కేటీఆర్
- ఈ నెల 28, 29 తేదీల్లో క్రీడాపోటీలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం
- కీలక పద్దులపై చర్చలు కొనసాగుతుండగా ఆటలపోటీలు ఎందుకని కేటీఆర్ ప్రశ్న
- ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని విమర్శ

2



## 5 సీబీఐ కేసులు కూడా పెట్టింది


2

- కాంగ్రెస్ చేసిన మంచితో పాటు చెడును కూడా చెబుతానని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి తన గురించి కామెంట్ చేయనంత వరకు తాను కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడలేదని వెల్లడి
- కేసులు పెట్టినా, టిక్కెట్ ఇవ్వకున్నా ఇప్పటి వరకు మాట్లాడలేదన్న సబితా ఇంద్రారెడ్డి

## ముద్రగడ పద్మనాభంతో అంబటి రాంబాబు భేటీ

- కిర్లంపూడిలో ముద్రగడను కలిసిన అంబటి
- ముద్రగడ కాపు కులంలో పుట్టినందుకు గర్విస్తున్నానని వ్యాఖ్య
- తనపై ఎన్ని కేసులు పెట్టినా తగ్గేది లేదన్న అంబటి
- తన పార్టీ, తన కులంతో కలిసి దేన్నైనా ఎదుర్కోవడానికి సిద్ధమన్న అంబటి

హైదరాబాద్ పల్స్,డెస్క్

ఏపీ రాజకీయాల్లో కాపు సామాజికవర్గ సమీకరణాలు మళ్లీ వేడెక్కుతున్నాయి. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో వైసీపీ నేత ముద్రగడ

2


## ఘోర బస్సు ప్రమాదం

2

14 మంది ప్రయాణికులు సజీవదహనం


2

## స్పీకర్ ట్రైబ్యునల్, ఇద్దరు ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు నోటీసులు

- కడియం శ్రీహరి, సంజయ్ కుమార్‌లకు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడంపై హైకోర్టుకు బీఆర్ఎస్
- బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు
- స్పీకర్ ట్రైబ్యునల్ నిర్ణయాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కూడా అనర్హత వేటు వేయాలని కోరిన బీఆర్ఎస్


## ఏప్రిల్ 2 నుంచి 'ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్'

### ఇకపై ఒక్క'క్లిక్'తో సమగ్ర భూ వివరాలు

- ధరణి సమస్యల పరిష్కార లక్ష్యంతో భూ భారతి ప్రవేశపెట్టిన ప్రభుత్వం
- తొలి దశలో 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తామన్న మంత్రి పొంగులేట
- పైలట్ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న ప్రభుత్వం

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఏప్రిల్ 2 నుంచి ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. తొలుత నారాయణపేట జిల్లా కోస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయంలో రెవిన్యూ, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలతో పాటు ఎన్ఐసీ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం

2


## 2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి : మంత్రి శ్రీధర్ బాబు

మొదటి పేజీరువాయి

దావోస్ పర్యటన ద్వారా తెలంగాణ రాష్ట్రానికి రూ.2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రభుత్వం పెట్టుబడిదారులతో 44 ఎంవోయూలను కుదుర్చుకుందని తెలిపారు. ఈ ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై శాసనసభలో విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలు, విమర్శలకు మంత్రి సమాధానం ఇచ్చారు.రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తుంటే విపక్షాలు ఓర్వలేక విషప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. స్వార్థ రాజకీయాల కోసం చేసే ఆరోపణలు రాష్ట్ర అభివృద్ధికి విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. దావోస్ పర్యటనలో కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. ఒప్పందాల ద్వారా బహుళ ప్రయోజనాలు, పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయని అన్నారు.

## హైదరాబాద్‌తో పోల్చొద్దు..

మొదటి పేజీరువాయి

శివకుమార్ స్పష్టం చేశారు. ప్రపంచ టెక్ హబ్స్ జాబితాలో 6వ స్థానంలో ఉన్న బెంగళూరును, 26వ స్థానంలో ఉన్న హైదరాబాద్‌తో పోల్చడం తగదని ఆయన అన్నారు. గురువారం నాడు కర్ణాటక శాసనసభలో బెంగళూరు అభివృద్ధిపై జరిగిన చర్చలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.“ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, ప్రపంచంలోని టాప్ 10 టెక్ హబ్స్‌లో బెంగళూరు ఒకటిగా నిలిచింది. ఈ జాబితాలో శాన్ ఫ్రాన్సిస్కో మొదటి స్థానంలో, లండన్ రెండో స్థానంలో ఉన్నాయి. 5వ స్థానంలో ఉన్న బీజింగ్ తర్వాత బెంగళూరు 6వ స్థానాన్ని దక్కించుకుంది. హైదరాబాద్ 26వ స్థానంలో ఉంది. అందుకే, హైదరాబాద్‌తో పోటీ పడాలని నేను అనుకోవడం లేదు“ అని శివకుమార్ వివరించారు.ఈ చర్చలో మాజీ ఉప ముఖ్యమంత్రి సీఎన్ అశ్వత్ నారాయణ్ జోక్యం చేసుకుంటూ, దేశంలో బెంగళూరుతో పోల్చదగిన నగరం మరొకటి లేదన్నారు. జీవన వ్యయం విషయంలో హైదరాబాద్ 50 శాతం తక్కువగా ఉండొచ్చని, కానీ బెంగళూరులో ఉన్న ప్రతిభ, కాస్మోపాలిటన్ సంస్కృతి మరెక్కడా లేవని తెలిపారు. బెంగళూరు అభివృద్ధిలో ప్రభుత్వాల పాత్ర నామమాత్రమేనని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై ఆరోగ్య మంత్రి దినేశ్ గుండూరావు స్పందిస్తూ.. ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యాసంస్థలను ఏర్పాటు చేయడం వల్లే బెంగళూరుకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, అదే ఐటీ విప్లవానికి బాటలు వేసిందని అన్నారు.ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ మాట్లాడుతూ, మీడియానే రెండు నగరాలను పోలుస్తోందని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున ఈ విషయం రాజకీయంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు.డీకే శివకుమార్ బెంగళూరు ఘనతను వివరిస్తూ.. నగరంలో 26 లక్షల మంది ఐటీ నిపుణులు, 400 ఫార్చ్యూన్ 500 కంపెనీలు, 250 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయని తెలిపారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో 13.5 లక్షల మంది ఇంజనీర్లు ఉంటే, ఒక్క బెంగళూరులోనే 26 లక్షల మంది ఉన్నారని, ఇదే బెంగళూరు బలమని అన్నారు. బెంగళూరు తనకు సర్వస్వం ఇచ్చిందని, నగరాభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## బీసీలను అవమానించడమే

మొదటి పేజీరువాయి

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా బీసీ సంక్షేమంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, అంతకు ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గన్ పార్క్ వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రతి ఏటా బీసీల కోసం రూ. 20,000 కోట్లు ఖర్చు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని తలసాని మండిపడ్డారు. బీసీ సబ్ ప్లాన్ కు మొదటి ఏడాది రూ. 800 కోట్లు చేస్తామన్నారు... రెండో ఏడాది రూ. 11,000 కోట్లు కేటాయించి, క్షేత్రస్థాయిలో కేవలం రూ. 3 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం బీసీలను అవమానించడమేనని ఆయన ధ్వజమెత్తారు.ఎన్నికల సమయంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను తీసుకొచ్చి అబద్ధపు హామీలు ఇప్పించి బీసీల ఓట్లు దండుకున్నారని విమర్శించారు. బీసీ విద్యార్థుల కోసం విదేశీ విద్య, గురుకులాలు, కులవృత్తుల ప్రోత్సాహానికి కేసీఆర్ గారు చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. లింగయ్య యాదవ్ వంటి నేతలకు రాజ్యసభ అవకాశం ఇచ్చి బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించామన్నారు.

## ముద్రగడ పద్మనాభంతో అంబటి రాంబాబు భేటీ

మొదటి పేజీరువాయి

పద్మనాభంను మాజీ మంత్రి అంబటి రాంబాబు కలిశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ముద్రగడ పట్టుదల, నిజాయతీని ప్రశంసించారు. గతంలో ముద్రగడ కుటుంబాన్ని పోలీసులు ఇబ్బంది పెట్టారంటూ, ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ముద్రగడ తమ కాపు కులంలో పుట్టినందుకు గర్విస్తున్నానని చెప్పారు. తనపై ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదని, తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు పోరాడుతూనే ఉంటానని అంబటి స్పష్టం చేశారు. ముఖ్యంగా పోలీసులు తనను హింసించారని, అర్ధరాత్రి వేళల్లో ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. బెయిల్ వచ్చిన తర్వాత కూడా మళ్లీ కేసు పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లను వదిలేది లేదని హెచ్చరించారు. తన పార్టీ, తన కులంతో కలిసి దేన్నైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

## నేనే రిజెక్ట్ చేశా

మొదటి పేజీరువాయి

దాదాపు నెల రోజులుగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. అయితే, ట్రంప్ వాదనలను టెహ్రాన్ ఇదివరకే ఖండించిన విషయం తెలిసిందే.రిపబ్లికన్ పార్టీ నిధుల సేకరణ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ వింత వాదనను తెరపైకి తెచ్చారు. “ఇరాన్ దేశానికి అధిపతిగా ఉండే ఉద్యోగం కన్నా తక్కువగా కోరుకునే పదవి మరొకటి లేదు. వారు నన్ను తదుపరి సుప్రీం లీడర్‌గా చేయాలనుకుంటున్నారు. కానీ నేను ‘వద్దు, ధన్యవాదాలు’ అని చెప్పేశాను“ అని ట్రంప్ వ్యాఖ్యానించారు.గత నెలలో జరిగిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నాయకుడిగా ప్రకటించారు. అయితే, యుద్ధం మొదలైనప్పటి నుంచి మొజ్తబా బహిరంగంగా కనిపించలేదు. దాడుల్లో ఆయన గాయపడి ఉండొచ్చని వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌పై చేపట్టిన ఆపరేషన్‌ను ‘సైనిక విధ్వంసం‘గా అభివర్ణించిన ట్రంప్, యుద్ధంలో అమెరికా ఘనవిజయం సాధించిందని మరోసారి ప్రకటించారు. “మేము ఇరాన్ విషయంలో భారీ విజయం సాధిస్తున్నాం. వారు మాతో చర్చలు జరుపుతున్నారు. ఒప్పందం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఆ విషయాన్ని బయటకు చెప్పడానికి భయపడుతున్నారు. సొంత ప్రజల చేతిలో లేదా మా చేతిలో చనిపోతామనే భయంతో వారున్నారు“ అని ట్రంప్ పేర్కొన్నారు.

## క్రీడాపోటీల ఎత్తుగడ వేసింది

మొదటి పేజీరువాయి

ప్రభుత్వం సభను నడపలేక క్రీడా పోటీల ఎత్తుగడ వేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన పిచ్చాపాటిగా మాట్లాడుతూ, సభలో కీలకమైన అంశాలపై చర్చను పక్కన పెట్టేందుకు ప్రభుత్వం ఆటల పోటీలకు తెరతీస్తోందని విమర్శించారు. ఇరిగేషన్ వంటి కీలక పద్దులపై చర్చలు కొనసాగుతుండగా ఆటల పోటీలు ఎందుకని ప్రశ్నించారు.ఇదే అంశాన్ని తాను అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లానని, కానీ ఆయన వద్ద సమాధానం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజాసమస్యలపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కీలకమైన అంశాలపై చర్చలు జరగాల్సిన సమయంలో ప్రజాప్రతినిధులు మైదానాలలో ఆటలు ఆడుతుంటే ప్రజలు ఏమనుకుంటారని ప్రశ్నించారు. ఈ నెల 28, 29 తేదీల్లో ప్రభుత్వం క్రీడాపోటీలను నిర్వహించాలని నిర్ణయించిందని, కీలక అంశాలపై చర్చ సమయంలో ఇది సరికాదని అభిప్రాయపడ్డారు.అసెంబ్లీ సమావేశాలను ఆటలపోటీల వంటి కార్యక్రమాల పేరుతో వృథా చేయడమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. పద్దులపై చర్చకు సమయం కేటాయించకుండా సభా సమయాన్ని క్రీడలకు కేటాయించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.

## కంపెనీలేమో ఇక్కడ... సీఎస్ఆర్ నిధులు అక్కడా?

మొదటి పేజీరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమావేశమయ్యారు. సీఎస్ఆర్ నిధుల సమీకరణతో పాటు, వాటిని సమర్థంగా వినియోగించేందుకు ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సీఎస్ఆర్ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టే కార్పొరేట్ సంస్థలను ప్రభుత్వం తరఫున అభినందించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో సీఎస్ఆర్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు.రాష్ట్రంలోని కార్పొరేట్ కంపెనీలు సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న కార్యక్రమాల వివరాలు, సీఎస్ఆర్ ద్వారా చేపట్టేందుకు వీలున్న కార్యక్రమాల వివరాలను సమన్వయం చేసే బాధ్యత ఈ సెల్ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, కార్పొరేట్ సంస్థలకు అనుసంధానంగా ఉండేలా సీఎస్ఆర్ పోర్టల్‌ను సిద్ధం చేయాలని అన్నారు. వివిధ రాష్ట్రాల్లో సీఎస్ఆర్ నిధుల సమీకరణకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అన్నారు.

## స్పీకర్ ట్రైబ్యునల్, ఇద్దరు ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు నోటీసులు

మొదటి పేజీరువాయి

తెలంగాణ స్పీకర్ ట్రైబ్యునల్‌కు రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేల అనర్హత విషయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలో స్పీకర్ ట్రైబ్యునల్‌తో పాటు అనర్హత ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్ కుమార్‌కు కూడా నోటీసులు జారీ చేసింది.పార్టీ మారిన ఇద్దరు ఎమ్మెల్యేలపై సభాపతి ట్రైబ్యునల్ చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వారు బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ లోకి మారారని కోర్టుకు తెలిపారు.అయినప్పటికీ స్పీకర్ చర్యలు తీసుకోలేదని అన్నారు. స్పీకర్ ట్రైబ్యునల్ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. అలాగే పార్టీ మారిన ఆ ఇద్దరు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది.

## 5 సీబీఐ కేసులు కూడా పెట్టింది

మొదటి పేజీరువాయి

తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శాసనసభలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు కాంగ్రెస్ పార్టీ చేసిన మంచితో పాటు చెడును కూడా చెబుతానని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశానని, ఆ పార్టీ తనకు మంత్రి పదవి ఇచ్చిందని, అలాగే 5 సీబీఐ కేసులు కూడా పెట్టిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.సీతక్క... కేసీఆర్ కుటుంబాన్ని, తనను పదేపదే తిడుతున్నారని ఆరోపించారు. అలా చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషపడతారేమో... అందుకే తమను లక్ష్యంగా చేసుకున్నట్లుగా ఉందని విమర్శించారు. సీతక్క కాంగ్రెస్ పార్టీలోనే పుట్టి పెరిగినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.తన మీద రేవంత్ రెడ్డి కామెంట్ చేసేవరకు తాను ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఆ పార్టీకి మేం సేవలు చేయలేదా అని ప్రశ్నించారు. పార్టీ చేసిన మంచితో పాటు చెడును కూడా చెబుతామని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని దెబ్బతీయడానికి తనపై ఐదు సీబీఐ కేసులు పెట్టారని ఆరోపించారు. ఆ రోజు తాను ఒక్కమాట మాట్లాడలేదని అన్నారు. తనకు టిక్కెట్ ఇవ్వని సమయంలోనూ మాట్లాడలేదని తెలిపారు.వ్యక్తిగతంగా తమను లక్ష్యంగా చేసుకోవడానికి వారికి చాలా వేదికలు ఉన్నాయని, కానీ శాసనసభలో ప్రజాసమస్యలపై మాట్లాడుదామని అన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి తన గురించి మాట్లాడారని, అందుకే తాను కాంగ్రెస్ గురించి మాట్లాడవలసి వస్తోందని అన్నారు.

## ఏప్రిల్ 2 నుంచి ‘ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్‘

మొదటి పేజీరువాయి

నిర్వహించారు.భూ సంబంధిత సేవలన్నీ ఒకే చోట : ధరణి పోర్టల్‌లోని చిక్కుముడులను విప్పేందుకు ప్రభుత్వం భూభారతి పోర్టల్ రూపొందించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ, సర్వే, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చిన పోర్టల్ అని తెలిపారు. ఇది భూలావాదేవీ వివరాలు పూర్తిగా కనిపించేలా పారదర్శక వ్యవస్థగా పేర్కొన్నారు. ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో భూధార్ నంబర్ కేటాయించనున్నట్లు వివరించారు. నక్షాలు లేని 5 గ్రామాల్లో రీసర్వే చేసి భూధార్ నంబర్లు ఇప్పటికే కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జతచేయడం ఈ మండలాల్లో అమలు చేస్తున్నట వివరించారు.రిజిస్ట్రేషన్ నుంచి మ్యూటేషన్ వరకు అన్ని సేవలు ఒకే వేదికపై లభించనున్నాయన్నారు. పైలట్ దశ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా భూభారతి అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రైతులకు సులభతర సేవలు, భూవివాదాల పరిష్కారం దిశగా ఇది కీలక అడుగుగా ప్రభుత్వం చెబుతోంది.

భూ భారతి పోర్టల్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే :

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ (కార్డ్) ద్వారా అందించే సేవలన్నీ కొత్త భూభారతి పోర్టల్ నుంచే అవకాశం ఉంటుంది.

స్థిరాస్తులకు సంబంధించిన స్లాట్ నమోదు, ఈసీ(ఎన్‌కంబ్‌రెన్స్ సర్టిఫికెట్) పొందడం, సర్టిఫైడ్ డాక్యుమెంట్లు లాంటివి సేవలు అందుబాటులోకి రానున్నాయి.

ఏదైనా ఆస్తికి సంబంధించి సర్వే మ్యాప్ కావాలంటే నేరుగా భూ భారతి పోర్టల్‌ను ఆశ్రయించవచ్చు

నిషేధిత జాబితాలోని 22ఏ(ప్రభుత్వ భూములు) రిజిస్ట్రేషన్లు కాకుండా అరికట్టేందుకు వీలు కలుగుతుంది.

భూముల సర్వే, సరిహద్దు వివాదాలపై స్పష్టత వచ్చే అవకాశం.

అటవీ, రెవెన్యూ, వక్ఫ్ , ఎండోమెంట్ తదితర ప్రభుత్వ భూములతో సరిహద్దు సమస్యల వివరాలూ ఈ పోర్టల్‌లో పొందవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో పాటు, కేంద్ర ప్రభుత్వ స్కీమ్‌లకు కూడా ఇది ఉపయోగపడనుంది.


బ్యాంకు లోన్‌లు, తాకట్టు, వ్యవసాయ సంబంధిత అవసరాలకు యాజమాన్య హక్కుల పరిశీలన ఈ పోర్టల్ ద్వారా జరిగే అవకాశం ఉంది.

పూర్తిస్థాయి పోర్టల్‌తో ఇంతవరకు వేర్వేరుగా అమలు అవుతున్న భూముల అన్ని సేవలు ఒకే పోర్టల్ ద్వారా లభ్యం కానున్నాయి.

సాగుభూమి సమాచారం, వ్యవసాయేతర భూమి, భూ సర్వే, మీ భూమి ఎవరి పేరు మీద ఉంది తదితర విషయాలు తెలియాలంటే ఇకపై రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.

## ఘోర బస్సు ప్రమాదం

మొదటి పేజీరువాయి



ఏపీలోని మార్కాపురం జిల్లాలో టిప్పర్‌ను ఢీకొని ప్రైవేట్ బస్సు దగ్ధమైంది. ఈ ఘటనలో 14 మంది సజీవ దహనమవ్వగా, 28 మందికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 41 మంది ఉన్నట్లు సమాచారం. ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రైవేటు బస్సు హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినది గుర్తించారు.ఈ ప్రమాదంలో కోరుట్ల, జగిత్యాల ప్రాంతానికి చెందిన నలుగురు ఉన్నట్లు సమాచారం. జీవనోపాధి కోసం ఆంధ్రా ప్రాంతానికి చెందిన సుతారీలు, కార్మికులు వచ్చి ఇక్కడ గృహ నిర్మాణ పనులు చేస్తుంటారు. ఏపీలోని కనిగిరి, పామూరు వాసులు ఉన్నట్లు తెలిసింది. 3 అగ్నిమాపక యంత్రాలతో పోలీసులు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. బస్సు, టిప్పర్ లారీ పూర్తిగా కాలిపోయాయి. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడినవారికి రూ.2 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.మార్కాపురం బస్సు ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లాలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ బాధితులకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఆకాంక్షించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం ఇవ్వనున్నట్లు మోదీ స్పష్టం చేశారు.

## కోసినీ గ్రామంలోని పర్ధాన్ గుడాలలో ఉచిత కంటి పరీక్ష




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం కోసినీ గ్రామంలోని పర్ధన్ గూడ లో జె .కె. సిర్పూర్ కాగజ్నగర్ పేపర్ మిల్లు ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత కంటి పరీక్ష నిర్వహించారు. పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్ష నిర్వహించడం ద్వారా మాకు ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వసాకే పుల్లాబాయి మాట్లాడుతూ కోసిని గ్రామంలో ఉచిత కంటి పరీక్ష నిర్వహించడం ద్వారా పేద ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది అని అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. మా గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించినందుకు జె.కె పేపర్ మిల్లు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వసాకే పుల్లబాయి, కాగజ్ నగర్ మండలం మాలి సంఘం జనరల్ సెక్రటరీ వసాకే హనుమంతు, సి ఎస్ ఆర్ మేనేజర్ రేవతి, డాక్టర్ బియ్యాల వెంకటేశ్వర్, సుశీల, శివకుమార్, తన్నీరు విజయ్ కుమార్, అంగన్వాడీ టీచర్ చిన్నారి, వార్డు మెంబర్స్ రోజా, రాజేష్, మరియు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ము, ధూళి ఎత్తిపోస్తున్న ఇసుక లారీలు

### తెలంగాణ సరిహద్దు ర్యాంప్ నుండి ఆంధ్రా భూముల మీదుగా ఇసుక ర్యాంప్ లారీలు






**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
దుమ్ము, ధూళి తో పంటలకు తీవ్ర నష్టం. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలాల సమీపంలో లారీలు రాకుండా అడ్డుకున్న రైతులు.

**రైతన్నల డిమాండ్ :**
పంట పొలాలు కోసే వరకు ఇసుక లారీలు పంట పొలాల మీదుగా రావద్దు. రైతుల భూముల మీదుగా ఉన్న రహదారి భారీ గుంతల మయం అవుతున్న తరుణంలో తక్షణమే రోడ్డు 3 అడుగుల ఎత్తు పోయించాలి. పంట పొలాలు కోసిన తర్వాత ర్యాంప్ నడిచే సమయంలో జామాయిల్ పంట దృష్టిలో పెట్టుకొని రోడ్డు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటల తడపాలి అని రైతులు సూచిస్తున్నారు. మా లారీలకు అడ్డు వస్తె తొక్కించడానికి కూడా వెనకాడేది లేదని కొందరు ర్యాంప్ నిర్వాహకుల మాటల పై మండి పడుతున్న రైతులు. రైతును రాజులను చేయాలని చూసే ప్రభుత్వాల కళను, కొందరు వారి స్వార్థ సంపాదన విధానం రైతును బికారు చేసే విధంగా ఉందని రైతులు వాపోతున్నారు.

## నిర్లక్ష్యపు ఇంజెక్షన్ ఖరీదు... విద్యార్థి చేతి బొటనవేలు తొలగింపు.!










**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26, నారాయణఖేడ్ :**
నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్టి మండలం, ఎన్కేమూరి గ్రామపంచాయతీ తుకారం తండాకు చెందిన జాదవ్ సంతోష్ కుమారుడు జాదవ్ సురేష్ (9వ తరగతి విద్యార్థి) వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఇన్ఫెక్షన్‌కు గురై, అతని ఎడమ చేతి బొటనవేలును తొలగించాల్సిన దురదృష్టకర పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన మా దృష్టికి రావడంతో బీజేపీ రాష్ట్ర మోర్చా అధ్యక్షులు సాయిరాం, బహుజన సమాజ్ పార్టీ నారాయణఖేడ్ తాలూకా ఇంచార్జ్ అనుముల తుకారం, సురేష్ నాయక్, పరశురాం, జాదవ్ అనిల్ మరియు బీజేపీ నాయకులు గోపాల్ రెడ్డి తో కలిసి గురువారం నాడు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఒక విద్యార్థి భవిష్యత్తు దెబ్బతినడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైతే న్యాయపోరాటం చేపట్టి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, మానవ హక్కుల కమిషన్ వద్ద కూడా ఫిర్యాదు చేసి బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకు పోరాడతామని హామీ ఇచ్చారు. బాధిత గిరిజన కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

## దౌర్జన్యంగా దివ్యాంగురాలు షాపును ఖాళీ చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి :** బ్రతుకు జీవనం కోసం దివ్యాంగురాలైన ఓ నిరుపేద కుటుంబం పండ్ల దుకాణం పెట్టుకొని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో ఓ ఇంటి యజమాని ఆ దుకాణాన్ని తొలగించాలని ఇబ్బందులకు గురి చేయటం సరైనది కాదని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మర్లపాడు గ్రామంలో తుంగ లక్ష్మయ్య, విజయలక్ష్మి అనే దివ్యాంగురాలు పండ్ల దుకాణం పెట్టుకొని మర్లపాడులో జీవనం సాగిస్తుంది. గత ఏడేళ్లుగా ప్రభుత్వ రహదారి పక్కన షాపును ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని వెలదీస్తుంది. దీంతో ఆ షాపు పక్కన ఉన్న ఇంటి యజమాని పండ్ల దుకాణాన్ని తొలగించాలని వారిపై దౌర్జన్యం చేయటం సరైనది కాదన్నారు. దివ్యాంగురాలైన ఆమె కుటుంబ పోషణ కోసం రోడ్డుపై షాప్ పెట్టుకుంటే అది చూసి ఓర్వలేక పేద కుటుంబాన్ని ఇలా చేయడం ఆ యజమానికి తగదని పేర్కొన్నారు. రెక్కాడితే డొక్కాడని ఆ కుటుంబానికి అండగా ఉండాల్సిన కొందరు పోలీసు అధికారులు వినతిపత్రం అందించినప్పటికీ కూడా పట్టించుకోకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ఇప్పటికైనా దివ్యాంగురాలు కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టకుండా అధికారులు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో దివ్యంగురాలు తరపున కలెక్టర్ ను కలిసి యజమానిపై చర్యలు తీసుకునే విధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు కొమ్ము విజయకుమార్ బాధితులు తుంగ లక్ష్మయ్య, తుంగ విజయలక్ష్మి, ఆయన వెంట పలువురు ఆధార్ పార్టీ నాయకులు ఉన్నారు.

## సిసి రోడ్డు ప్రారంభ కార్యక్రమానికి హాజరైనా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26, నారాయణఖేడ్ :**
నారాయణఖేడ్ సిర్గాపూర్ మండలం వాసర్ అండ్ చందర్తాండ గ్రామ సర్పంచ్ లు హన్మంత్ రావు పాటిల్ అండ్ రుక్మిణి పూల్ సింగ్ ఆహ్వానం మేరకు సీసీ రోడ్డుల పనులు ప్రారంభ కార్యక్రమాలకు హాజరై నాణ్యతతో కూడిన సిసిని వేయాలని గ్రామ మరియు తండా అభివృద్ధికి తోడ్పడాలని సూచించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి తో సర్పంచ్ లు హన్మంత్ రావు. రుక్మిణి ఫుల్ సింగ్. ఉపసర్పంచ్ విఠల్ రెడ్డి. అంతు పటేల్ .విట్టల్ రావు పాటిల్ మాజీ సర్పంచ్. బాణపురం రాజు. మహేష్ చౌహన్ కౌన్సిలర్లు. వెంకట్ నాయక్ . విఠల్. మారుతీ. పుడ్లిక్. రాంసింగ్ మాజీ సర్పంచ్. ప్రకాష్ పటేల్. వెంకట్ రెడ్డి. జగదీష్. జైవంత్. శంకర్ మాజీ సర్పంచ్. ఎసప్ప పి ఏ సి యస్ డైరెక్టర్. మాణిక్.దివాకర్ రెడ్డి. బాబు. కాంగ్రెస్ పార్టీ తండా గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ బిగ్ డెసిషన్..హోర్ముజ్ జలసంధి గుండా భారత నౌకలకు అనుమతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26 :**
వ్యూహాత్మకమైన హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకల విషయంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. భారత్, చైనా, రష్యా, ఇరాక్ మరియు పాకిస్తాన్ వంటి మిత్ర దేశాలకు చెందిన నౌకలు ఈ జలసంధి గుండా ప్రయాణించడానికి అనుమతినిస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి గురువారం ప్రకటించారు. ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. అయితే, ఈ ప్రయాణ సౌకర్యం కేవలం 'శత్రుత్వం లేని నౌకలకు' మాత్రమే వర్తిస్తుందని, అవి ఇరాన్‌పై ఎటువంటి దురాక్రమణ చర్యలకు పాల్పడకూడదని మరియు స్థానిక భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఇరాన్ స్పష్టం చేసింది. ఇకపై ఈ జలసంధి గుండా రాకపోకలు సాగించే ఏ నౌక అయినా ఇరాన్ అధికారుల సమన్వయంతోనే వ్యవహరించాల్సి ఉంటుందని ఇరాన్ రక్షణ మండలి తేల్చిచెప్పింది.హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరవాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ చేసిన విజ్ఞప్తి నేపథ్యంలో ఇరాన్ ఈ స్పందన తెలియజేసింది. జలసంధిని సుదీర్ఘకాలం మూసివేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ మరియు ఎరువుల సరఫరాకు తీవ్ర ఆటంకం కలుగుతోందని, ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై వినాశకర ప్రభావం చూపుతోందని గుటెర్రెస్ ఆందోళన వ్యక్తం చేశారు. మానవతా దృక్పథంతో ఈ యుద్ధాన్ని తక్షణమే ముగించాలని ఆయన అమెరికా మరియు ఇజ్రాయెల్‌లను కోరారు. అదే సమయంలో, ఈ ఘర్షణతో సంబంధం లేని పొరుగు దేశాలపై దాడులను ఆపాలని ఆయన ఇరాన్‌కు కూడా విజ్ఞప్తి చేశారు.పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో, కీలకమైన ఈ సముద్ర మార్గం గుండా మిత్ర దేశాల నౌకలకు అనుమతి ఇవ్వడం ద్వారా ఇరాన్ తన దౌత్యపరమైన వ్యూహాన్ని చాటుకుంది. ముఖ్యంగా భారత్ వంటి దేశాలకు ఈ నిర్ణయం పెద్ద ఊరటనిస్తుంది, ఎందుకంటే ఇంధన అవసరాల కోసం భారత్ ఈ మార్గంపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది. అయితే 'శత్రుత్వం లేని' నౌకల ప్రయాణం పూర్తిగా ఇరాన్ అధికారుల అనుమతి మరియు పర్యవేక్షణపైనే ఆధారపడి ఉంటుందని ఇరాన్ రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ఈ పరిణామం ప్రపంచ ఇంధన మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితిని కొంతవరకు తగ్గించే అవకాశం ఉంది.

## 9వ వార్డు కౌన్సిలర్ రాజుకు సన్మానించిన మాజీ ఎంపీటీసీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26, నారాయణఖేడ్ :**
నారాయణఖేడ్ పట్టణంలోని తొమ్మిదో వార్డులోని బానపురం రాజు కౌన్సిలర్ గా ఎన్నికైనందున మనూరు మండలం మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు రవీందర్ తోపాటు కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి పండరెడ్డి కాంగ్రెస్ నాయకులు సతీష్ ముదిరాజ్ కాంటెస్టెంట్ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ సంజయ్ రామ్ రిటైర్మెంట్ ఆర్టీసీ డ్రైవర్ నర్సింలు టి టి ఐ తుమ్మూరు సర్పంచ్ సంజీవులు కిషన్ నాయక్ కొండాపూర్ తదితరులు పాల్గొని శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

## రాష్ట్ర గవర్నర్ ను కలిసిన బిజెపి చేనేత విభాగం రాష్ట్ర కోకన్వీనర్ బొమ్మ రఘురామ్ నేత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ గారికి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న" అవార్డు ప్రకటించేందుకు సిఫారసు చేయాలని బొమ్మ రఘురాం నేత గురువారం రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ని రాజ్ భవన్ లో కలిసి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ బీసీ కులాల సమన్వయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మరియు బిజెపి చేనేత విభాగం రాష్ట్ర కోకన్వీనర్ బొమ్మ రఘురాం నేత , రాష్ట్ర బిజెపి నాయకులు గర్దాసు శ్రీనివాస్ తో కలిసి గురువారం ఉదయం హైదరాబాద్ రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ ని కలిసి చేనేత పరిశ్రమ స్థితిగతుల గురించి చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలోని చేనేత పరిశ్రమ అధ్యయనం చేసేందుకు సిరిసిల్ల పోచంపల్లి వంటి ప్రాంతాలను సందర్శిస్తారని రాష్ట్ర గవర్నర్ హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమానికి భీష్మ పితామహుడుగా పేరున్న కొండ లక్ష్మణ్ బాపూజీ బీసీ ఉద్యమానికి, సహకార ఉద్యమానికి చేతివృత్తుల వారి కోసం తన జీవితమంతా అంకితం చేశారు. తెలంగాణ కోసం మొట్టమొదటిసారిగా తన కేబినెట్ మంత్రి పదవికి రాజీనామా చేసిన త్యాగశీలి కొండ లక్ష్మణ్ బాపూజీ. భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు కొండా లక్ష్మణ్ బాపూజీ కి ప్రకటించేందుకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయమని గవర్నర్ ని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కి కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్ర పుస్తకం మరియు ఆయన ప్రతిమను బహుమతిగా అందించారు.

# సరండి పాఠశాలలో మౌలికసదుపాయాల కొరత... విద్యార్థుల ఇబ్బందులు






**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న నీటి గుంత చిన్నారులకు ప్రమాదంగా మారింది. పాఠశాల నిర్వహణపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన ఉపాధ్యాయుడు సమయపాలన పాటించడం లేదని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపించారు. సమస్యలను వెంటనే పరిష్కరించి మౌలిక వసతులు కల్పించాలని, అధికారులు పాఠశాల నిర్వహణపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు

# పటాన్ చెరులో హైడ్రా కొరడా





**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26 :**
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు (మం) పాటి గ్రామంలోని ఆనంద్ నగర్ కాలనీలో అనుమతిలేని ప్రహరి గోడలు, షెడ్లు కూల్చివేసిన హైడ్రా, మండల రెవెన్యూ అధికారుల యంత్రాంగం. పాటి గ్రామం సర్వే నంబర్ 185, 186, 187, 239, 243, 245, 246, 247 నుంచి 250 లలో గల ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితుల ఫిర్యాదు మేరకు నిన్న భూమిని పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్. ప్లాట్ల ఓనర్లకు న్యాయం చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఇచ్చిన భరోసా మేరకు బారి పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టిన అధికార యంత్రాంగం.

# మియాపూర్ డిపో లాంగ్ డిస్టెన్స్ సర్వీసులు బీహెచ్ఈఎల్‌లో విలీనం

### బస్సుల సంఖ్య 60 నుంచి 102కి పెరిగింది






**పటాన్‌చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26:** స్థానిక ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఆర్‌టీసీ) మియాపూర్ డిపోకు చెందిన లాంగ్ డిస్టెన్స్ సర్వీసులను రామచంద్రాపురం బీహెచ్ఈఎల్ డిపోలో విలీనం చేసింది. గతంలో మియాపూర్ డిపో నుంచి రామచంద్రాపురం స్టార్టింగ్ పాయింట్‌గా ఉండేవి. దీంతో ఇంధన ఖర్చు, సమయాభావం వంటి సమస్యలు ఎదురవుతూ వచ్చాయి. ఈ అంశాన్ని గ్రహించిన రవాణా శాఖ అధికారులు త్వరగా చర్య తీసుకుని, మియాపూర్ డిపో బస్సులను బీహెచ్ఈఎల్ డిపోలో మర్జి చేశారు. ఫలితంగా బస్సుల సంఖ్య 60 నుంచి 102కి పెరిగింది. "ఇది అంతరాష్ట్ర సర్వీసులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలకు బదులు టీఆర్‌టీసీ బస్సుల్లో ప్రయాణించి లాభం పొందాలి" అని డిపో మేనేజర్ మోహన్ రావు తెలిపారు. టీఆర్‌టీసీలో డీజిల్ కొరత ఏమీ లేదని, అన్ని సర్వీసులను సమయానుగుణంగా నడిపిస్తున్నామని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ మార్పుతో పటాన్‌చెరు, సంగారెడ్డి ప్రాంత ప్రయాణికులకు మరింత సౌకర్యం అందనుంది.

# రాముడు ధర్మపాలకుడు : సిద్ధేశ్వరానందగిరి మహారాజ్

- నాందేడ్ జిల్లాలో సప్తాహ "శ్రీరామకథ"
- వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులు







**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26, జహీరాబాద్ :** రాముడు ధర్మానికి ప్రతిరూపమని, ప్రజాహితమే పరమ లక్ష్యంగా జీవించిన ధర్మపాలకుడని మహామండలేశ్వర్, బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. నాందేడ్ జిల్లా హద్గావ్ తాలూకా పింపళ్గావ్‌లోని శ్రీ శివ సద్గురు శివలింగ స్వామి దత్త సంస్థాన్ మఠంలో నిర్వహించిన సప్తాహ శ్రీ రామకథ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు ప్రవచనామృతాన్ని అందించారు. రాముడి జీవితం ధర్మం, సత్యం, సేవ, త్యాగాలకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రామనామ స్మరణతో పాటు ధర్మమార్గాన్ని అనుసరించి సమాజానికి మేలు చేయాలని సూచించారు. లోకకళ్యాణార్థం నిర్వహించిన 108 యజ్ఞగుండాలతో శ్రీ దత్తయాగం ద్వారా శాంతి, సమృద్ధి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. యజ్ఞ కార్యక్రమంలో దత్తగిరి మహారాజ్ ఆశ్రమ వైదిక పాఠశాల విద్యార్థులు పురోహితులుగా వ్యవహరించి మంత్రోచ్ఛారణలతో వాతావరణాన్ని ఆధ్యాత్మికమయం చేశారు. అలాగే శ్రీ రాధాకృష్ణ మహారాజ్ నిర్వహించిన సప్తాహ శ్రీరామకథ భక్తులను రామభక్తిలో ముంచెత్తింది. ఈ కార్యక్రమంలో అన్నదానం, తీర్థప్రసాద పంపిణీ నిర్వహించగా, వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు

# గురుకుల విద్యార్థులకు 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

### బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రాణాలను కాపాడాతాయి : సీఐ మదాస్ శంకర్ గౌడ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం 'అరైవ్ అలైవ్' లో భాగంగా, రాజపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థులకు గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి యాదగిరిగుట్ట సీఐ మదాస్ శంకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రతపై విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మదాస్ శంకర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. రోడ్డు భద్రత కేవలం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత కూడా అని ఆయన పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి,అలాగే కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్ట్ వినియోగించడం అలవాటు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి ప్రమాదకర అలవాట్లు ప్రాణాపాయానికి దారితీస్తాయని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాల పట్ల కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఇతరులకు తెలియజేయకూడదని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు.ముఖ్యంగా 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత రోడ్డు ప్రమాదాలకు ఎక్కువగా గురవుతున్నారని, అందువల్ల విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ఈ అంశాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట ఎస్ఐ లింగారెడ్డి, ఏఎస్ఐ ప్రకాష్, పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ పోతంశెట్టి సుధాకర్ పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరూ రోడ్డు నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నినాదం "సురక్షితమైన రహదారులు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రాణాలను కాపాడాతాయి" అని ప్రతిధ్వనింపజేశారు.



# విద్యుత్ సంస్థలో సమ్మె సైరన్..!




**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26 :**
విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ళి టీ.వీ.ఏ.ఈ. జేఏసీ రి తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె సైరన్ మోగింది గురువారం పటాన్చెరు డివిజన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం నిబంధన ప్రకారం ఏపీఎస్సిబి రూల్స్ వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని. ఆర్టిజన్ కార్మికుల ను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని మరియు మీటర్ రీడింగ్ వర్కర్లను మరియు పోల్ టు పోల్ వర్కర్లను ఎఫ్ ఓ సి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలను విలియం చేసుకోవాలని ప్రభుత్వాన్ని పటాన్చెరు డివిజన్ విద్యుత్ కార్మికుల జేఏసీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి పర్వయ్య కార్యదర్శి రఘు డిమాండ్ చేశారు.కార్మికులకు మద్దతుగా సంగారెడ్డి జిల్లా విద్యుత్ కార్మికుల బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలిపారు. అనంతరం యాజమాన్యం ప్రభుత్వం కరెంట్ కార్మికుల కు న్యాయమైన హక్కులు ఇవ్వడానికి వెనుకడవద్దాన్ని 24 గంటలు కుటుంబాలకు దూరంగా ఉంటూ సుదూర ప్రాంతాల్లో నుండి వచ్చి విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా పని చేస్తున్న కార్మికులకు ఏపీ ఎస్సీబీ రూల్స్ వర్తింప జేయాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మికులు గోపి, సాయి గౌడ్, శ్రీకాంత్, శ్రీశైలం, విష్ణు, సర్వేశ్, సుధాకర్ రమేష్,శివ రవీందర్, లక్ష్మీబాయి, శివలిల, కవిత తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల భవిష్యత్‌ను

# నిర్మించడంలో అంగన్వాడీ టీచర్లు - ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** గురువారం రోజు జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అంగన్వాడి టీచర్ల సమస్యల పై మాట్లాడారు. అసెంబ్లీ లో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.... అంగన్వాడి విభాగంలో సుమారు 70 వేల మంది టీచర్లు, హెల్పర్లు గత 40-50 సంవత్సరాలుగా నిరంతరం సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల భవిష్యత్‌ను నిర్మించడంలో అంగన్వాడి అక్కచెల్లెలు కీలక పాత్ర పోషిస్తున్నారు. పోషకాహారం అందించడం, గర్భిణీ స్త్రీలను సంరక్షించడం వంటి బాధ్యతలతో వారు సమాజానికి బలమైన పునాది వేస్తున్నారు. అంగన్వాడి సిబ్బంది 2014 నుండి 2023 వరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ జీవన స్థితి మెరుగవుతుందని, వేతనాలు పెరుగుతాయని ఆశించారు. కానీ వాస్తవానికి పని భారం పెరిగినప్పటికీ, వేతనాల్లో పెరుగుదల కనిపించలేదు. గతంలో అంగన్వాడి సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం కొద్దిరోజులు సమ్మె కూడా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తమ సమస్యలు పరిష్కారమవుతాయని అంగన్వాడి సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు. అందువల్ల, అంగన్వాడి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అంగన్వాడి సిబ్బందికి నెలకు ₹18,000 వేతనం ఇవ్వాలని కోరుతున్నాము. పిఎఫ్ సౌకర్యం కల్పించాలి, ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టులను భర్తీ చేయాలి, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి, రిటైర్మెంట్ అనంతరం పెన్షన్ సదుపాయం కల్పించాలి, అంగన్వాడి అక్కచెల్లెలు చేస్తున్న సేవలను గుర్తించి, వారికి తగిన గౌరవం, భద్రత, సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.



# శ్రీరామనవమికి సర్వాంగసుందరంగా ముస్తాబైన ఆలయాలు

**సీతారాముల కల్యాణ మహోత్సవానికి భారీ ఏర్పాట్లు**

**రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ**

**హైదరాబాద్ పల్స్ న్యూస్ మార్చ్ 26, మెయిన్ డెస్క్:** శ్రీరామనవమిని పురస్కరించుకుని యావత్ ప్రపంచంలోని రామాలయాలు సర్వాంగసుందరంగా ముస్తాబయ్యాయి. ఈనెల 27వ తేదీన సీతారాముల కల్యాణాన్ని నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఆలయాలను అలంకరిస్తున్నారు. ఆలయాలకు రంగులువేసి, విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే ఆలయాలకు రంగులు, టెంట్లు, పెండ్లి పందిరి తదితర ఏర్పాట్లు చేశారు.

**సీతారాముల కల్యాణం, భారీ ఏర్పాట్లు:**

శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఆలయాల వద్ద పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. కల్యాణవేదిక, టెంట్లు ఇప్పటికే ఏర్పాటు చేశారు. స్వామి వారి కల్యాణం సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. సీతారాముల కల్యాణం అనంతరం సాయంత్రం స్థానిక పురవీధుల్లో పల్లకిలో స్వామి వారిని ఊరేగించి భక్తులకు దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు.

**భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు:**

ప్రతి ఆలయం వద్ద శుక్రవారం ఉదయం 11 గంటలకు సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తున్నాం. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. మండుతున్న ఎండల నేపథ్యంలో కూలర్లను సహితం ఏర్పాటు చేస్తున్నాం.



# రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డగింపు

**30 క్వింటాళ్లు స్వాధీనం**

**రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల కేంద్రంలో అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. మహారాష్ట్రలోని అహేరి ప్రాంతానికి తరలిస్తున్న ఎంహెచ్ 33 టి 4765 వాహనాన్ని తనిఖీ చేసి, 60 బస్తాల పీడీఎస్ సన్న బియ్యం (సుమారు 30 క్వింటాళ్లు) స్వాధీనం చేసుకుని వాహనాన్ని సీజ్ చేశారు. ఈ చర్యను ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు రాజ్‌కుమార్, శ్రీనివాస్ చేపట్టారు. ప్రాథమిక విచారణలో అహేరికి చెందిన నేహాల్ షేక్ ఆధ్వర్యంలో వాహనాలను సరిహద్దు గ్రామాలకు పంపించి, స్థానిక దళారుల సహాయంతో అక్రమ రవాణా నిర్వహిస్తున్నట్లు వెల్లడైంది. ఈ ఘటనపై నేహాల్ షేక్ సహా మరో ఐదుగురు నిందితులపై 6ఏ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



## ఖలిస్థానీ ఆగడాలకు చెక్..! కెనడాలో

# 'కాంబాటింగ్ హేట్' చట్టానికి ఆమోదం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26 :** సుదీర్ఘకాలంగా ఇండో-కెనడియన్లు ఎదురుచూస్తున్న 'కాంబాటింగ్ హేట్ యాక్ట్' (బిల్లు సీ-9)కు కెనడా పార్లమెంట్ ఎట్టకేలకు ఆమోదం తెలిపింది. ఈ కీలక చట్టానికి హౌస్ ఆఫ్ కామన్స్ ఆమోదముద్ర వేయగా, అనంతరం సెనెట్‌కు వెళ్లింది. ఈ చట్టం అమలుతో ప్రార్థనా స్థలాలపై దాడులు, ఉగ్రవాదాన్ని బహిరంగంగా కీర్తించడం వంటి వేర్పాటు వాదుల ఆగడాలకు అడ్డుకట్ట వేసే దిశగా కెనడా ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది.

**ఉగ్రవాద చర్యలపై ఉక్కుపాదం..**

ఈ చట్టం ప్రకారం.. నిషేధిత ఉగ్రవాద సంస్థలకు మద్దతుగా ర్యాలీలు తీసినా, వారి జెండాలు లేదా చిహ్నాలు ప్రదర్శించినా ఇకపై నేరంగా పరిగణిస్తారు. హిందూ దేవాలయాలు, గురుద్వారాలు, విద్యా సంస్థలపై దాడులు చేయడం లేదా భక్తులను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులకు విస్తృత అధికారాలు కల్పించారు.

**భారతీయులు ఎదురు చూస్తున్న బిల్లు!**

కాగా, సుదీర్ఘకాలంగా కెనడాలోని భారతీయులు ఎదురు చూస్తున్న బిల్లుకు ఎట్టకేలకు కెనడా పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఖలిస్థానీల ఆగడాలకు ఈ చట్టంతో చెక్ పడుతుందని నిపుణులు విశ్లేషణ చేస్తున్నారు. ఈ చట్టం ఇండో-కెనడియన్లకు, మైనారిటీ వర్గాలకు భద్రతపై భరోసా కల్పించింది. స్థానిక పోలీసులు ఈ నిబంధనలను పకడ్బందీగా అమలు చేస్తే, అది కేవలం దేశీయ శాంతిభద్రతలనే కాకుండా భారత్-కెనడా ద్వైపాక్షిక సంబంధాలను కూడా స్థిరీకరిస్తుందని దౌత్య వర్గాలు ఆశిస్తున్నాయి.

## హార్ముజ్ రక్షకుడిని చంపేశాం..!

# ఇజ్రాయెల్ సంచలన ప్రకటన..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26 :** ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో హార్ముజ్ జలసంధి కీలకంగా మారింది. ఈ జలసంధిలో ప్రపంచవ్యాప్తంగా 20 శాతం చమురు రవాణా అవుతున్న నేపథ్యంలో దాన్నే కీలకంగా మార్చుకున్న ఇరాన్.. ప్రత్యర్థులతో పాటు అన్ని దేశాలకూ చుక్కలు చూపిస్తోంది. ఈ జలసంధిని తెరిపించేందుకు అమెరికా చేస్తున్నప్రయత్నాలు విఫలమవుతున్న వేళ ఇవాళ కీలక పరిణామం చోటు చేసుకుంది. హార్ముజ్ జలసంధిని నియంత్రిస్తున్న ఇరాన్ నేవీ కమాండర్ ను ఇజ్రాయెల్ చంపేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వార్ ఆపేందుకు పెట్టిన షరతుల్ని ఇరాన్ తోసిపుచ్చిన నేపథ్యంలో ఇవాళ మళ్లీ భీకర దాడులు మొదలయ్యాయి. వీటిలో ఇరాన్ ఎలైట్ నేవీ కమాండర్ అలీరెజా తంగ్సిరిని దక్షిణ ఇరాన్‌లో జరిగిన దాడిలో హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ వార్ లో ఇది మరో అత్యున్నత స్థాయి కమాండర్ మరణంగా భావిస్తున్నారు. ఇరాన్ లో శక్తివంతమైన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నౌకాదళ విభాగానికి నాయకత్వం వహించిన తంగ్సిరి, ఓడరేవు పట్టణమైన బందర్ అబ్బాస్‌లో జరిగిన దాడిలో మరణించినట్లు సమాచారం.

**ట్రంప్ సీజ్ ఫైర్ కు నో..! మళ్లీ తీవ్రస్థాయికి ఇరాన్ వార్..!**

హార్ముజ్ జలసంధిని మూసివేయడాన్ని పర్యవేక్షించే బాధ్యత కమోడోర్ తంగ్సిరిపై ఉందని ఇజ్రాయెల్ తెలిపింది. ఈ దాడి గురించి ఇరాన్ నుండి తక్షణ ధృవీకరణ ఏదీ రాలేదు. అయితే ఇజ్రాయెల్ రక్షణ దళాలు కూడా దీనిపై స్పందించలేదు.

**ఈ హత్య ధృవీకరిస్తే...**

అది ఇరాన్ సైనిక నాయకత్వానికి, ముఖ్యంగా వ్యూహాత్మకంగా కీలకమైన పర్షియన్ గల్ఫ్‌లోని దాని నౌకాదళ కార్యకలాపాలకు పెద్ద దెబ్బ అవుతుంది. దక్షిణ ఇరాన్‌లోని బుషెహర్ ప్రావిన్స్‌లో జన్మించిన అలీరెజా తంగ్సిరి, ఇరాన్-ఇరాక్ యుద్ధం, 1980లలో ఇరాన్‌తో అమెరికాకు జరిగిన మొదటి సంఘర్షణ అయిన ట్యాంకర్ యుద్ధాల సమయంలో పనిచేసిన తర్వాత ఐఆర్‌జిసి నావికాదళంలో ఉన్నత స్థాయికి ఎదిగారు. ఆ తర్వాత బందర్ అబ్బాస్‌లోని ఐఆర్‌జిసి నావికాదళం యొక్క 1వ నావికా జిల్లాకు కమాండర్‌గా బాధ్యతలు చేపట్టారు. దళాధిపతిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు 2010 నుండి 2018 వరకు డిప్యూటీ కమాండర్‌గా పనిచేశారు.




# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం, బొమ్మలరామారం మండలాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని నివాసానికి వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అదేవిధంగా, సైదాపూర్ చెరువు నిండిపోవడంతో అలుగు పారుతున్న నేపథ్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి బొమ్మలరామారం మండల కేంద్రంలో గట్టు మైసమ్మ తల్లి ఆలయం వద్ద సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. అనంతరం అక్కడ కూడా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.



# నేడు కోదండ రామాలయంలో శ్రీ రాములోరి కళ్యాణం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26, జహీరాబాద్ :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం కొత్తూర్ (బి) గ్రామ పరిధిలోని మధునగర్ లో కొలువుదిరిన కోదండ రామాలయంలో శుక్రవారం నాడు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా జరిపేందుకు నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. స్థానికంగా ప్రసిద్ధి చెందిన కోదండ రామాలయంలో శ్రీ రామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఆలయాన్ని అందంగా అలంకరించారు. జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుండి కూడా భక్తులు తరలిరానున్నారు. కల్యాణ మహోత్సవం అనంతరం అన్నదానం నిర్వహించనున్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ సారి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దైవ దర్శనం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# శోభాయాత్ర విజయవంతం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలో ఏప్రిల్ 2న జరిగే వీర హనుమాన్ శోభాయాత్ర విజయ వంతం కోరుతూ గురువారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యకర్తలు, హనుమాన్ భక్తులు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఉదయం 9 గంటలకు రాజపేట వివేకానంద కూడలి నుండి ప్రారంభమై శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ముగుస్తుందని తెలిపారు. పలు గ్రామాలలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి సొంతింటి కళ నెరవేరుస్తాం ..!

**- కోహిర్ లో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం**
**- నూతన ఇండ్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26, జహీరాబాద్:**
కోహిర్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు పట్ట సర్టిఫికెట్ లు అందజేశారు కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రభుత్వం, ప్రతి పేదవానికి సొంతింటి కల నిజం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోంది అని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో ప్రియమైన తెలంగాణ సోదర సోదరీమణులకు, అందరికీ ఆత్మగౌరవంతో కూడిన నివాసం ఉండాలన్నదే మన ప్రభుత్వ సంకల్పం అన్నారు. పట్టణంలో ప్రతి పేదవాడి కళ నేర్వేచడానికి ఇండ్ల నిర్మాణం చేపతామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు గూడు లేకుండ ఉండాలన్నదే ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ. హన్నాన్ జావీద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ. శంషార్ అలీ, ఆయా వార్డుల కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచల శ్రీ సీతారాముల వారికి "కళ్యాణ పట్టు వస్త్రాలు" తయ్యరు చెసిన రఘునాథపురం నేతన్నలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** భద్రాచలంలో జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో స్వామివారికి అమ్మవారికి మూర్తులకు కావలసిన పట్టు చీర' పట్టు పంచలు పట్టు వస్త్రాలు రఘునాథపురం గ్రామ నేతన్నలు చెనేత మగ్గం పై నేసి తయారు చేసారు. " రాజపేట మండలం" నుండి నలుగురు నేత కార్మికులు బొద్దుల విజయ్' నాగరాజు' బాలకృష్ణ' నర్సింహులు అక్కడికి వెళ్లి స్వయంగా వారి చేతులతో తయారు చేయడం జరిగింది."ఈ అదృష్టం కల్పించిన దేవస్థానం కమిటీ సభ్యులకు" జయ రాములు కు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఇంతటి అదృష్టం లభించడం పూర్వజన్మ సుకృతం అని వారు భావించారు. కాగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామం నుండి నలుగురు నేత కార్మికులు అక్కడికి వెళ్లి భద్రాచల రామయ్య కళ్యాణానికి పట్టు వస్త్రాలు తయారు చేయడం పట్ల రాజపేట మండల వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## రాజపేటలో ప్రతి గురువారం జరిగే సంత వేలం రూ. 1, 11, 500 లు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** రాజపేట మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే సంత వేలం రూ. 1,11,500 లు పలికినట్లు సెక్రెటరీ సాయిలు తెలిపారు. మహాత్మా గాంధీ చౌరస్తాలో నిర్వహించిన వేలంపాట సర్పంచి కోయ మధు అధ్యక్షతన జరిగింది. ఈ వేలంలో సిరిపంగా కుమార్ 1,11,500 రూపాయలు పాట పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కోయ మధు, ఎంపీవో ఆవుల కిషన్ గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గున్నారు

# ప్రజా ఆరోగ్య సేవలపై కలెక్టర్ దృష్టి - ప్రత్యేక వైద్య శిబిరాల తనిఖీ..




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26, సంగారెడ్డి ప్రతినిధి:**
జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలలో నిపుణులైన వైద్యులతో నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్ష శిబిరాలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి డిజిటల్ ఆరోగ్య వివరాల నమోదు,రోగుల వివరాల సేకరణ, నమోదు కౌంటర్ల పనితీరును పరిశీలించారు.రోగులకు ఇబ్బందులు కలగకుండా బాహ్య రోగుల నమోదు కౌంటర్లను పెంచాలని, అంతర్జాల వేగాన్ని మెరుగుపర్చాలని సూచించారు. అనంతరం బాహ్య రోగుల విభాగాలు, శస్త్రచికిత్స, స్త్రీ-పురుషుల వైద్య విభాగాలు, ఔషధ పంపిణీ కేంద్రం, నిల్వ గది, అత్యవసర సేవల విభాగాలను పరిశీలించి రికార్డుల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. తరువాత మైనార్టీ నివాస పాఠశాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని తనిఖీ చేసి విద్యార్థుల ఆరోగ్య పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత, కంటి, చెవి, దంత సమస్యలు, పోషకాహార లోపాలను గుర్తించి చికిత్స



అందిస్తున్నట్లు వైద్యులు వివరించారు. అనంతరం మార్క్స్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న సేవలు, ఆరోగ్య రికార్డులు, ఔషధ నిల్వలు, ప్రయోగశాల పనితీరును తనిఖీ చేశారు.జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి
# చింతకింది రామదాసు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల చెంత నుండి అతి చేరువులోనున్న రఘునాథపురం లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పరాభవ నామ సంవత్సరం చైత్రమాసం గురువారం పర్వదినాన్ని పునస్కరించుకొని ఆలయంలో దేవాలయ నిర్మాణ దాతలు చైర్మన్ చింతకిశీది రామదాసు 77 వ జన్మదినం శుభ సందర్భంగా వారి గోత్రనామాలతో ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాస్ చార్యులు శ్రీ స్వామివారికి సహస్రనామార్చన అమ్మవార్లకు అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు అనంతరం శ్రీ స్వామివారికి అమ్మవార్లకు నైవేద్యలు నివేదనలు చేసి వారి పుట్టినరోజు సందర్భంగా భక్తులకు పంపిణీ చేశారు ఆలయ చైర్మన్ రామదాసు పుట్టినరోజు సందర్భంగా వారికి ఫోన్ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు భోగ లక్ష్మీనారాయణ, బొద్దుల వెంకటేశం, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్, సామల భాస్కర్, వల్లకాటి బాబురావు, కటకం సంతోష్, బింగి శివరాజ్, ఉప్పల రమేష్, చేన్న బాల సిద్ధులు, చింతపండు శ్రీధర్ రావు, భోగా ధనంజయ లు, గ్రామ ప్రముఖులు ప్రజాప్రతినిధులు భక్తులు, తదితరులు చింతకింది రామదాసు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, వారి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఆలయ చైర్మన్ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి అభినందించారు.



## కుళ్లిన గుడ్లు, కెమికల్స్‌తో కేకులు తయారీ..
# హైదరాబాద్‌లోని బేకరీపై పోలీసుల దాడులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26, హైదరాబాద్:**
హైదరాబాద్‌లో ఆహార కల్తీ దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రజల ప్రాణాలతో, ముఖ్యంగా చిన్నపిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ముఠాలు రోజుకొకటి బయటపడుతున్నాయి. తాజాగా కుళ్లిన గుడ్లు, ప్రమాదకర రసాయనాలను ఉపయోగించి బేకరీ ఉత్పత్తులు తయారు చేస్తున్న ఒక అక్రమ యూనిట్‌ను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు సీజ్ చేశారు.


**అపరిశుభ్ర వాతావరణంలో తయారీ:**
కాటేదాన్ ప్రాంతంలో "మధురై మీనాక్షి ఫుడ్ కంపెనీ" పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ఒక ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నడుస్తోంది. పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ఈ కేంద్రంపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. లోపలికి వెళ్లి చూడగా.. అత్యంత అపరిశుభ్ర, దుర్గంధభరితమైన వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తూ కనిపించారు.కళ్లు చెదిరేలా రంగురంగుల డోనట్స్, బన్స్, కేకులను తయారు చేయడానికి వారు వాడుతున్న ముడిసరుకును చూసి పోలీసులే ఖంగుతిన్నారు. పూర్తిగా కుళ్లిపోయిన గుడ్లు, సోడియం బెంజోయేట్, సార్బిక్ యాసిడ్, పీజీపీఆర్ లిక్విడ్ వంటి హానికరమైన రసాయనాలను కేకుల తయారీలో యథేచ్ఛగా వాడుతున్నారు. ఈ నకిలీ ఉత్పత్తులను ప్యాక్ చేసి, స్వచ్ఛమైన బేకరీ ఐటమ్స్‌గా చూపిస్తూ మార్కెట్లో విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ముఖ్యంగా ఈ కేకులు, డోనట్స్ తినడం వల్ల చిన్న పిల్లల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.






**భారీగా ముడిసరుకు సీజ్.. ముగ్గురు అరెస్ట్**
ఈ దాడుల్లో భాగంగా అక్రమ యూనిట్‌ను నడుపుతున్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో జార్ఖండ్‌కు చెందిన అఫ్రిది అన్సారీ (22 - సూపర్ వైజర్), ఇంద్ర సొసైటీకి చెందిన యాసీన్ (32 - మేనేజర్), బండ్లగూడ ప్రాంతానికి చెందిన ఖత్రేషన్ ఉన్నారు.కేంద్రం నుంచి భారీ సంఖ్యలో కుళ్లిన గుడ్లు, ప్రమాదకర రసాయనాలు, సింథటిక్ రంగులు, ఫ్లేవర్స్‌తో పాటు కేకులు తయారీకి ఉపయోగించే యంత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన అధికారులు, ఈ కల్తీ ఉత్పత్తులను నగరంలో ఎక్కడెక్కడ విక్రయిస్తున్నారనే కోణంలో లోతైన దర్యాప్తు చేస్తున్నారు.

# ఒక పసి బిడ్డ ప్రాణం ఖరీదు 8 లక్షలు కట్టిన ఓ ప్రైవేటు ఆసుపత్రి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాచలం లోని ఆసుపత్రులు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయి అని, ప్రాణాలు పోతే డబ్బులు చెల్లించి మధ్యవర్తుల ద్వారా విషయాన్ని బయటకు పొక్కకుండా చూస్తున్నాయని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.కొత్తగా హాస్పిటల్ ఏర్పాటు చేసి, అనుసంధానంగా మెడికలు విభాగాలను ఏర్పరచుకోవడం, మధ్యదళారులని పెట్టుకొని వైద్య సేవలకు బదులు వ్యాపారం సాగిస్తూ ఉన్నారు అని సమాచారం. భద్రాచలంలో ఇటీవల నకిలీ డాక్టర్ ను కూడా కనుగొని అతని ఆట కట్టించారు. కానీ కొందరు బడాబాబులు అండతో ప్రాణాలు పోయిన వాటికి విలువ కట్టి ప్రశ్నించే గొంతులను మూసివేస్తూ, బాధితులను వశ పరుచుకుంటూ తమ తప్పును బయటకు రాకుండా మసిపూసి మారేడు కాయ చేస్తూ ఉన్నారు. వైద్యుడు అంటే దేవునితో సమానం కానీ భద్రాచలంలో అంతా వ్యాపారం నీకెంత నాకెంత అని మధ్యవర్తులు, దళారులు పై చేయిగా ఉంది. ఆసుపత్రి కి సామాన్యుడు పరీక్షల నిమిత్తం వస్తే జేబులు గుల్ల చేస్తూ సామాన్యుడి నడ్డి విరుస్తున్నారు. రోగులు అప్పుల పాలు అయ్యే పరిస్థితి ప్రస్తుతం కనిపిస్తుంది.బుధవారం సాయంత్రం నేతాజీ ఆసుపత్రి లో ఓ పసి బాబు మృతి చెందిన విషయమై పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయని, అందుకు సంబంధించిన సమాచారాన్ని బయటకు రాకుండా ఉండేందుకు మధ్య వర్తులతో మంతనాలు చేస్తూ ఎనిమిది లక్షలు వెల కట్టారని సమాచారం అందుతుంది. ప్రాణం పోతే ఆ కుటుంబం ఎంత భాద



అనుభవిస్తుందని, వారి ఆవేదన కు వెల కడతారా అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేసారు. రేపటి రోజున మీ ఇంటిలో కుటుంబ సభ్యులకు ఇలాగే జరిగితే ఈ విధంగా డబ్బులు కట్టి కేసులు లేకుండా, చర్యలు లేకుండా ఇలానే చేస్తారా అని, మధ్యవర్తులుగా ఉన్న వారు ఒక్కసారి గుండె మీద చేయి వేసుకొని ఆత్మ విమర్శన చేసుకోవాలి అని, ఇక్కడ తప్పుచేసి ఆ తప్పును బయటకు రాకుండా మధ్యవర్తులతో మంతనాలు చేసి మాయ చేసిన కానీ, పైన దేవుడనే వారు ఉంటారు తప్పనిసరిగా చర్యలు ఉంటాయి అని స్థానికులు మండి పడుతున్నారు.

## "ఎస్.ఐ.ఆర్" ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం కీలకం : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26, సంగారెడ్డి ప్రతినిధి:** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వచ్చే ఏప్రిల్ నెలలో ప్రారంభం కానున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఓటరు జాబితా సవరణలో అర్హత ఉన్న ప్రతి పౌరుని పేరు తప్పకుండా నమోదు కావడం అత్యంత ముఖ్యమని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితమైన జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో క్షేత్ర స్థాయి అధికారులు మరియు రాజకీయ పార్టీల తరపున నియమించే ప్రతినిధుల పాత్ర కీలకమని, అందువల్ల ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రతినిధులను ఈ నెల 30లోగా నియమించి వారి వివరాలను నియోజకవర్గాల వారీగా సమర్పించాలని కోరారు. ప్రతినిధుల నియామకం అనంతరం క్షేత్ర స్థాయి అధికారులతో కలిసి సమావేశాలు నిర్వహించి విధానాలపై పూర్తి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఎటువంటి లోపాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, ఎన్నికల విభాగపు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే నిలిచిపోయిన రాకపోకలు...

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండలంలోని కాల్వపల్లి పొట్టిమర్రి మధ్యన గల వాగు మీద తాత్కాలికంగా వేసిన రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే తెగిపోయినదని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తెగిన రోడ్డును పరిశీలించారు. యాదగిరిగుట్టకు వచ్చిన భక్తులు కొమురవెల్లికి వెళ్లే ప్రధాన మార్గం తెగి ఆరు రోజులైనా మరమ్మతులు చేపట్టకపోవడం విచారకరమన్నారు. నీళ్లు వదిలేది తెలిసినప్పటికీ నాసిరకంగా పైపులు వేసి చేతులు దులుపుకోవడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నీళ్లు వదిలి మళ్లీ తెగిన రోడ్డును పరిశీలించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నీళ్లు వదిలితే పైపులు కొట్టుకుపోతాయని కనీసం అవగాహన లేనివారు బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారా అని ప్రశ్నించారు. కొమురవెల్లి, యాదగిరిగుట్ట దేవస్థానాలకు వెళ్లే ప్రజలకు, పరీక్షల సమయంలో స్కూల్ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెద్ద పైపులు వేసి రోడ్డు మార్గాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజ హేమలత, ఇంజ శ్రీకాంత్, నరసయ్య, కిష్టమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ సాయం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నీల నరసయ్య కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ తరపున గురువారం 50 కిలోల బియ్యం ఉస్తేపు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు జెల్ల భాస్కర్ ముఖ్య నాయకులు సింగిరెడ్డి యాదగిరి, నాగాయపల్లి కృష్ణమూర్తి, జెల్ల కరుణాకర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శుక్రవారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం వారు వివరాలు చెబుతూ ఆలయ ట్రస్ట్ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ శోభారాణి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనున్నట్లు చెప్పారు. అందుకోసం పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఆలయాన్ని పూలమాలలు పచ్చని తోరణాలతో అలంకరించి ముస్తాబు చేయనున్నట్లు చెప్పారు. శ్రీ

**సాంప్రదాయంగా జరగనున్న శ్రీరాముని కళ్యాణ మహోత్సవం....**

**ఆలయ శాశ్వత అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమం.....**

స్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకాల అనంతరం నూతన వస్త్రాల అలంకరణ తర్వాత కల్యాణ తంతు కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టినట్లు చెప్పారు. దాతల, చిట్టి సభ్యుల దాతృత్వంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, 2005-06 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. దాతల గోత్రనామార్చనలతో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

## ఇరాన్ వార్ పేరుతో భారీ స్కామ్.. ఛారిటీ ముసుగులో

# దేశవ్యతిరేక శక్తుల కోసం నిధుల సేకరణ..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26 :**
మధ్యప్రాచ్యంలో జరుగుతున్న యుద్ధం అనేక సమస్యలను తెచ్చిపెడుతోంది. ఇప్పటికే గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు మరో కొత్త సమస్య వచ్చి పడింది. ఈ యుద్ధం మాటున మన దేశంలో కొన్ని శక్తులు తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ హెచ్చరించిన విషయం తెలిసిందే. తాజాగా ఇంటెలిజెన్స్ బ్యూరో సైతం ఇరాన్ యుద్ధం పేరుతో ఓ భారీ ఛారిటీ స్కామ్ జరుగుతోందని హెచ్చరించడం ఆందోళన కలిగిస్తోంది.ఇరాన్ యుద్ధం కారణంగా మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఇదే సమయంలో వార్‌తో అనేక మంది నిరాశ్రయులయ్యారు. యుద్ధ బాధితులను ఆదుకునేందుకు కొన్ని స్వచ్ఛంద సంస్థలు దేశ వ్యాప్తంగా విరాళాలు సేకరిస్తున్నాయి. ఇదే ఆసరాగా కొందరు ఛారిటీ ముసుగులో దేశ వ్యతిరేక శక్తుల కోసం నిధులు సేకరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య జరిగిన యుద్ధం సమయంలోనూ ఇలాంటి కార్యకలాపాలే వెలుగులోకి వచ్చినట్లు ఐబీ అధికారులు తెలిపారు. ఉద్రిక్తతల సమయాల్లో కొత్త కొత్త స్వచ్ఛంద సంస్థలు పుట్టుకొస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**ప్రజల భావోద్వేగాలే లక్ష్యం..:**
ఈ నకిలీ స్వచ్ఛంద సంస్థలను నడిపించే వ్యక్తులు ప్రజలను భావోద్వేగాలను లక్ష్యంగా చేసుకుని నిధులను సేకరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వారు యుద్ధానికి సంబంధించిన ఫొటోలను చూపిస్తారు. అయితే నిధుల సేకరణ కోసం చాలా వరకు ఫోటోలను డిజిటల్‌గా మార్పులు చేస్తారని ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి ఒకరు తెలిపారు. ఆ ఫోటోలు చూసి చలించిపోయి భారీగా డబ్బుతో పాటు బంగారం కూడా విరాళంగా ఇచ్చే వారు చాలా మంది ఉన్నారని ఆయన వెల్లడించారు.

**జమ్ము కశ్మీర్‌లోనే అత్యధికం**
ఇక ఇరాన్ యుద్ధం పేరుతో జరుగుతున్న ఈ ఛారిటీ స్కామ్ ప్రభావం జమ్ము కశ్మీర్ ప్రాంతంలో అత్యధికంగా ఉందని దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఇరాన్ యుద్ధ బాధితులకు అండగా ఉండాలంటూ కొంతమంది ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరిస్తున్నట్లు ఐబీ అధికారులు తెలిపారు. ప్రజల భావోద్వేగాలను ఆసరగా చేసుకొని కట్టుకథలు అల్లుతూ మోసాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.




ఆన్‌లైన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తే సులభంగా దొరికిపోతామనే ఉద్దేశంతో ఈ ముఠాలు పూర్తిగా ఆఫ్‌లైన్‌లో, అంటే ఇంటింటికీ తిరుగుతూ వసూళ్లకు పాల్పడుతున్నాయని తెలిపారు. విరాళం ఇచ్చిన వారికి నకిలీ రశీదులు ఇస్తూ.. ఈ డబ్బును ఇరాన్‌లోని బాధితులకు పంపుతామని ప్రజలను నమ్మిస్తున్నట్లు హెచ్చరించారు.

**స్కామ్ వెనుక వారి హస్తం..?**
ఈ విరాళాల స్కామ్ వెనుక వేర్పాటువాద ముఠాల హస్తం ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఆర్టికల్ 370 రద్దుకు ముందు కశ్మీర్‌లో వేర్పాటువాద గ్రూపులకు నిధులు సేకరించిన నెట్‌వర్క్‌లే ఇప్పుడు ఈ ఛారిటీ స్కామ్ నడుపుతున్నాయని గుర్తించారు. ఇరాన్ యుద్ధాన్ని సాకుగా చూపి ఈ బృందాలు ఏకంగా కోట్ల రూపాయలు విరాళంగా సేకరించినట్లు సమాచారం. ఒక్క కశ్మీర్‌లోనే ఈ ముఠాలు దాదాపు రూ.16 కోట్లు వసూలు చేసినట్లు అంచనా. స్కామర్స్ కట్టుకథలు నమ్మి అమాయక ప్రజలు తాము పొదుపు చేసుకున్న మొత్తాన్ని కూడా వారికి ఇచ్చేసినట్లు అధికారుల దర్యాప్తులో వెల్లడైంది.

**షియా సామాజిక వర్గమే లక్ష్యంగా దోపిడీ..**
కొన్ని సందర్భాల్లో ప్రజలు తమ వద్ద ఉన్న బంగారం, రాగి పాత్రలను కూడా మోసగాళ్లకు అప్పగించడం ఆందోళన కలిగించే విషయం. ప్రధానంగా కశ్మీర్ ప్రాంతంలోని షియా సామాజిక వర్గమే లక్ష్యంగా ఈ దోపిడీ జరుగుతోందని అధికారులు తెలిపారు. ఇలా సేకరించిన నిధులను కొందరు వ్యక్తిగత లాభాలకు వాడుకుంటున్నట్లు కూడా తేలింది. సింహభాగం దేశ వ్యతిరేక కార్యకలాపాలకు, ముఖ్యంగా జమ్ము కశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని మళ్లీ పునరుద్ధరించేందుకే ఉపయోగిస్తున్నారని ఐబీ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యకలాపాలపై నిఘా పెంచినట్లు అధికారులు వెల్లడించారు.

# భువనగిరిలో విషాద ఘటన

## 4 ఏళ్ల బాలుడిపై కుక్క దాడి ఊడిపడిన కన్ను, తీవ్ర గాయలు హైదరాబాద్ ఆసుపత్రి కి తరలింపు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 26, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : జిల్లాలో వీధి కుక్కల సమస్య రోజురోజుకూ భయానకరంగా మారుతోంది. భువనగిరి పట్టణంలోని తారకరామా నగర్‌లో గురువారం చోటుచేసుకున్న దారుణ ఘటనలో, నాలుగేళ్ల చిన్నారి పై కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. భూగబట్ల శ్రావణి, రాహుల్ తారకరామారావు దంపతుల కుమారుడు ఇంటి సమీపంలో ఆడుకుంటుండగా అకస్మాత్తుగా కుక్క దాడి చేసింది. బాలుడు తప్పించుకునేలోపే కుక్క ముఖం, ముఖ్యంగా కంటి భాగాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ దాడిలో బాలుడి కన్ను తీవ్రంగా దెబ్బతిన్నట్లు సమాచారం. చిన్నారి అరుపులు విని పరుగెత్తుకొచ్చిన స్థానికులు వెంటనే స్పందించి కుక్కను తరిమికొట్టి బాలుడిని రక్షించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి సహకారంతో బాలుడిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. ప్రస్తుతం చిన్నారి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ఘటనతో తారకరామా నగర్ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వీధి కుక్కల సంఖ్య పెరిగింది. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో వీధి కుక్కల నియంత్రణపై మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కుక్కల బంధం, టీకాలు, స్టెరిలైజేషన్ వంటి చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కాలనీల వద్ద చిన్నారుల భద్రతకు ప్రత్యేక చర్యలు అవసరమని సూచిస్తున్నారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# పెట్రోల్, డీజిల్, గ్యాస్ సమృద్ధిగా ఉన్నాయి: అడిషనల్ కలెక్టర్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 26, సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ వంటగ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని అడిషనల్ కలెక్టర్ మాధురి స్పష్టం చేశారు.గురువారం కలెక్టరేట్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇంధన నిల్వల పరిస్థితిని పరిశీలించిన ఆమె, ప్రస్తుతం జిల్లాలో అవసరానికి తగినంత నిల్వలు ఉన్నాయని, పెట్రోల్ బంకులు మరియు గ్యాస్ ఏజెన్సీలకు సరఫరాలు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల కొన్ని బంకుల వద్ద కనిపిస్తున్న క్యూల కారణంగా కొరత ఉందనే వదంతులు వ్యాపిస్తున్నాయని, అయితే ప్రజలు అవసరానికి మించి ముందస్తుగా నిల్వ చేసుకోవడం వల్లే డిమాండ్ ఒక్కసారిగా పెరిగిందని చెప్పారు.సాధారణంగా రోజుకు సుమారు 10 వేల ఎల్‌పీజీ సిలిండర్ల బుకింగ్స్ ఉండగా, వదంతుల ప్రభావంతో అది 16 వేల వరకు పెరిగిందని, అయినప్పటికీ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్‌ను కంటైనర్లు లేదా డబ్బాల్లో నిల్వ చేయడం చట్టవ్యతిరేకమే కాకుండా ప్రమాదకరమని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీలు, డీలర్ల కార్యకలాపాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో డీఎం సివిల్ సప్లై అంబదాస్, ఏఎస్‌వో రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం



## ‘ధురంధర్‘ దర్శకుడి వార్నింగ్



రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా మార్చి 19న విడుదలైన ‘ధురంధర్ 2’ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. కేవలం ఏడు రోజుల్లోనే రూ. 1,006 కోట్లు వసూలు చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. అయితే, ఈ సినిమాలోని ఒక పాత్రను కించపరిచేలా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలపై దర్శకుడు ఆదిత్య ధర్ తీవ్రంగా స్పందించారు.సినిమాలో ‘జస్కీరత్‘ అనే సిక్కు పాత్ర తలపాగా ధరించి సిగరెట్ తాగుతున్నట్లు ఉన్న ఫొటో పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) తో సృష్టించిన నకిలీ చిత్రం అని ఆయన స్పష్టం చేశారు. తమ సినిమాలో కానీ, అధికారిక ప్రోమోల్లో కానీ అలాంటి అభ్యంతరకర సన్నివేశాలు లేవని, సిక్కు సమాజంపై తమకు ఎంతో గౌరవం ఉందని ఆయన పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా అలజడులు సృష్టించేందుకు ఇలాంటి మార్ఫింగ్ ఫొటోలను వైరల్ చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తప్పుడు సమాచారాన్ని ఎవరూ నమ్మవద్దని ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు.



# విడాకులు తీసుకోబోతున్నట్టు వస్తున్న వార్తలపై ప్రియాంక చోప్రా స్పందన!

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా, తన వైవాహిక జీవితంపై సాగుతున్న నెగటివ్ ప్రచారానికి ముగింపు పలికారు. నిక్ జోనాస్‌తో ఆమె విడిపోతున్నారంటూ వస్తున్న వార్తలను ఆమె కొట్టిపడేశారు. ఈ వార్తలు కేవలం కల్పితమని... దేశం, మతం, వయసు వంటి అంశాలను సాకుగా చూపి కొందరు విషప్రచారం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.కేవలం ఆరు నెలల పరిచయంతోనే పెళ్లి చేసుకున్నప్పటికీ, తమ మధ్య ఉన్న గౌరవం, నిక్ చూపే నిజాయతీ ఈ ఎనిమిదేళ్ల ప్రయాణాన్ని ఎంతో మధురంగా మార్చాయని ప్రియాంక తెలిపారు. బయటి వ్యక్తుల అభిప్రాయాలు తమ బంధాన్ని ప్రభావితం చేయవని తేల్చి చెప్పారు. తన కుమార్తె మాల్తీ మేరీ ప్రైవసీ విషయంలో తాను చాలా కఠినంగా ఉంటానని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ఫొటోలు తీయడం, సోషల్ మీడియాలో వైరల్ చేయడం వంటివి తనకు నచ్చవని, అందుకే తన బిడ్డ భద్రత కోసం ప్రత్యేక సెక్యూరిటీని ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు.30 ఏళ్ల వయసులో బాలీవుడ్‌లో టాప్ పొజిషన్‌లో ఉండి కూడా, అన్నీ వదిలేసి హాలీవుడ్‌లో సున్నా నుంచి మొదలుపెట్టడం ఒక పెద్ద సాహసమని ఆమె గుర్తు చేసుకున్నారు. మొదట్లో చిన్న పాత్రలే వచ్చినప్పటికీ, పట్టుదలతో ముందుకు సాగానని... ఇప్పుడు తనకు నచ్చిన ప్రాజెక్టులను ఎంచుకునే స్థాయికి చేరుకున్నానని గర్వంగా చెప్పారు

# బాలకృష్ణకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్..

## ఢిల్లీ సీఎం చేతుల మీదుగా ప్రదానం



ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అరుదైన గౌరవం అందుకున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమకు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయనకు ప్రతిష్ఠాత్మక ‘లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్’ (జీవితకాల సాఫల్య) పురస్కారం లభించింది. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం ప్రారంభమైన ‘అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఢిల్లీ 2026’ వేడుకల్లో ఆయన ఈ అవార్డును స్వీకరించారు.ఢిల్లీలోని భారత్ మండపంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా బాలకృష్ణ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. బాలకృష్ణతో పాటు సీనియర్ నటి షర్మిలా ఠాగూర్, దివంగత నటుడు ధర్మేంద్రకు కూడా జీవితకాల సాఫల్య పురస్కారాలను ప్రకటించారు. ధర్మేంద్ర తరపున ఆయన కుటుంబ సభ్యులు ఈ అవార్డును స్వీకరించారు.ఈ వేడుకలను ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, మంత్రులు కపిల్ మిశ్రా, పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, నటీమణులు హేమమాలిని, కంగనా రనౌత్, షర్మిలా ఠాగూర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బాలకృష్ణకు ఈ గౌరవం దక్కడం పట్ల ఆయన అభిమానులు, సినీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# వర్మ చిన్నప్పుడు ఏం కావాలనుకున్నాడో తెలుసా?

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన మనసులోని మాటలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటారు. తాజాగా ఆయన తన చిన్ననాటి కల గురించి ఓ ఆసక్తికర విషయం చెప్పారు. సుమారు 10 ఏళ్ల వయసులో ఆటో రిక్షా డ్రైవర్ కావాలని బలంగా కోరుకున్నానని, యాక్సిలరేటర్ పెంచినప్పుడు వచ్చే ‘వ్రూమ్ వ్రూమ్‘ సౌండ్ తనను విపరీతంగా ఆకర్షించేదని గుర్తుచేసుకున్నారు. కాలంతో పాటు తన ఆశయాలు ఎలా మారాయో చెప్పారు.“నాకు పదేళ్ల వయసులో ఆటో డ్రైవర్ అవ్వాలని విపరీతమైన కోరిక ఉండేది. ఆటో యాక్సిలరేటర్ పెంచినప్పుడు వచ్చే ‘వ్రూమ్ వ్రూమ్‘ శబ్దం నన్ను చాలా ఆకర్షించేది. ఆ తర్వాత ఓ పదిహేనేళ్ల వయసులో మా కజిన్‌ను చూసి స్ఫూర్తి పొంది, అడవిలో బతకాలని అనుకున్నాను. మరికొన్నేళ్లకు ఇంజనీర్ అవ్వాలనిపించింది, కానీ మళ్లీ మనసు మార్చుకుని డైరెక్టర్ అవ్వాలని నిర్ణయించుకున్నాను.ఇలాగే, ఒకప్పుడు ఎనిడ్ బ్లైటన్ పుస్తకాలను విపరీతంగా చదివేవాడిని. కానీ జేమ్స్ హాడ్లీ చేజ్ రచనలు పరిచయమయ్యాక వాటిని పక్కన పెట్టేశాను. అప్పట్లో జేమ్స్ హాడ్లీ చేజ్ కంటే గొప్ప రచయిత లేడనుకునేవాడిని. కొన్నేళ్ల తర్వాత ఫ్రెడరిక్ ఫోర్సైత్ పుస్తకాలు చదివాక, నా ఊహకు మించి ఆశ్చర్యపోయాను.నిజానికి మనందరం ఎప్పటికప్పుడు కొత్త కొత్త అనుభవాలతో రూపుదిద్దుకుంటూ ఉంటాం. ఈ అనుభవాలు మన ప్రమాణాలను, మన బెంచ్‌మార్క్‌లను పెంచుతూనే ఉంటాయి. పెంచాలి కూడా. నా సినిమాలకు కూడా అలాంటి కొన్ని బెంచ్‌మార్క్‌లు ఉన్నాయి. నా ‘రంగీలా‘కు ‘ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్‘, నా ‘రాత్‘, ‘భూత్‘ చిత్రాలకు ‘ఎక్సార్సిస్ట్‘ స్ఫూర్తి. ఇక ‘గాడ్ ఫాదర్‘ అయితే నా ‘సత్య‘, ‘కంపెనీ‘, ‘సర్కార్‘ చిత్రాలకు బెంచ్‌మార్క్‌గా నిలిచింది. నా కెరీర్ మొత్తంలో నేను ఆ బెంచ్‌మార్క్‌ల నుంచే సినిమాలు తీశాను, అందులోనూ ప్రధానంగా ‘గాడ్ ఫాదర్‘ నుంచే“ అని వర్మ వివరించారు.



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.